మాట్లాడుతున్న నన్నపునేని నరేందర్

బీఆర్‌ఎస్ గెలుపునకు కలిసికట్టుగా పనిచేద్దాం

- వరంగల్‌లో గులాబీ జెండా ఎగురవేద్దాం
- తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కరీమాబాద్, ఏప్రిల్ 26: వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా పని చేద్దామని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ పిలుపునిచ్చారు. వరం గల్ 32వ డివిజన్‌లో శుక్రవారం కార్పొరే టర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో బూత్ కమి టీల నియామకం, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నన్నపునేని మాట్లాడుతూ బీఆర్ ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎ స్‌కు భారీ మెజార్టీ అందించాలని కోరారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండా లని, తాను అండగా ఉంటానన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలతో గద్దెనె క్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను అమలు చేయకపోతే ప్రజలతో కలిసి నిలదీస్తామని హెచ్చరించారు. సమావే శంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీని వాస్, మాజీ కార్పొరేటర్ పల్లం రవి, డివి జన్ అధ్యక్షులు పొగాకు సందీప్, పరదేశి రాజేశ్, మోడెం ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

- ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం
- జనరల్ అబ్జర్వర్ స్వాగత్ రణ్వీర్ చంద్
- ర్యాండమైజేషన్ పూర్తి చేశాం
- పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య

ఖిలావరంగల్, ఏప్రిల్ 26: లోక్‌సభ ఎన్నిక లను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేం దుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వరం గల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. వరం గల్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్ర వారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరి ధిలోని కలెక్టర్లు, ఎస్పీలతోపాటు వరంగల్ తూర్పు, పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట, భూపా లపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవ ర్గాల ఏఆర్వోలు, డీసీపీలు, ఏసీపీలతో పోలింగ్ కేంద్రాలు, భద్రత, పోస్టల్ బ్యాలెట్, ఫెసిలిటే షన్ సెంటర్లు, ఇప్పటి వరకు నమోదైన కేసులు, ఎఫ్‌ఎస్టీ, ఎస్‌ఎస్టీ తదితర ఎన్నికలకు సంబం ధించిన అంశాలపై సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు కల్పించాలని, సమస్యాత్మక సెంటర్ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

పవర్ పాయింట్ ప్రజెంటేషన్

పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియో జకవర్గాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు తీసుకున్న చర్యలపై వరంగల్ లోక్‌సభ రిట ర్నింగ్ అధికారి పీ ప్రావీణ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వరంగల్ లోక్‌సభ పరిధిలోని 1908 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది, ఈవీఎంల మొదటి, రెవెన్యూ జిల్లాల వారీగా పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ పూర్తయిందని ఆమె తెలిపారు. గుర్తించిన 247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్‌తోపాటు అధిక పోలీసు బలగాలను ఏర్పాటు చేస్తున్నామ న్నారు. జిల్లావ్యాప్తంగా 21 ఎఫ్‌ఎస్టీ, 21 ఎస్ ఎస్టీ, 11 వీఎస్టీ, 7 అకౌంటింగ్ బృందాలను షిఫ్టుల వారీగా నిత్యం గట్టి నిఘా పెట్టామన్నా రు. ఇప్పటికే రూ. 5,29,51,587 నగదును సీజ్ చేశామన్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1950 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా 167, సీ విజిల్ ద్వారా 32, సోషల్ మీ డియా ద్వారా ఎన్నికలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై 355 ఎఫ్ ఐఆర్‌లు నమోదు చేసినట్లు చెప్పారు. సువిధ ద్వారా 388 అనుమతులు మంజూరు చేశామ న్నారు. ఓటు నమోదు శాతం పెంచేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వచ్చే నెల 3 నుంచి హోమ్ ఓటింగ్‌కు ప్రణాళి కలు సిద్ధం చేశామన్నారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి

హనుమకొండ జిల్లా పరిధిలో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలు ఉన్నాయని హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నా రు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందు కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈవీ ఎంలు, ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేశామన్నారు. వ్యయ పరిశీలకులు దిలీ బన్, ధిరజ్ సింగా మాట్లాడుతూ పోలీసు అధి కారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సాం కేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకొని పని చేయా లన్నారు. అభ్యర్థుల ప్రతి పైసాను లెక్కించాల న్నారు. ఫిర్యాదులపై వీడియోగ్రాఫీ, సీసీ పుటే జీ డాక్యుమెంటేషన్ తప్పనిసరిగా ఉండాలన్నా రు. ప్రతి పోలింగ్‌బూత్‌ను నిత్యం సందర్శించా లన్నారు. సమీక్షలో జనగామ కలెక్టర్ షేక్‌రి జ్వా న్ భాషా, భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా, ఏఆర్వోలు అశ్విని తానాజీ వాకాడే, డీఎస్ వెం కన్న, రోహిత్‌సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, రాధికగుప్తా, వైవీ గణే శ్, ఉప ఎన్నికల అధికారులు పీయూ ష్ కుమా ర్, సంధ్యారాణి, రాధికగుప్తా, కే వెంకటేశ్వర్లు, పోలీస్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాత్ రణ్వీర్ చంద్

మేయర్ పదవికి రాజీనామా చేయాలి

- సస్పెండ్ చేస్తారనే భయంతోనే కాంగ్రెస్‌లో చేరిన సుధారాణి
- సమావేశంలో బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు

మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు

కరీమాబాద్, ఏప్రిల్ 26 : బీఆర్‌ఎస్ సింబల్‌తో గెలిచి పార్టీ కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పదవి చేప ట్టిన గుండు సుధారాణి వెంటనే రాజీనామా చేయాలని కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఎస్‌ఆర్‌ఆర్‌తోటలో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మాట్లాడుతూ బీఆ ర్‌ఎస్ ఇచ్చిన పదవిని అనుభవిస్తూ పార్టీ మారడం సిగ్గు చేటన్నారు. పార్టీ మారాలనుకుంటే బీఆర్‌ఎస్ ద్వారా వచ్చిన పదవులను సైతం వదిలేయాలన్నారు. ఇటీవలి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న మేయర్ విషయమై అధిష్ఠానంతో చర్చించామన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని తెలుసుకున్న సుధారాణి హుటాహుటిన కాంగ్రెస్‌లో చేరిందని ఎద్దేవా చేశారు. పార్టీలు మారిన వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్దం రాజు, సోమిశెట్టి ప్రవీణ్, దిడ్డి కుమారస్వామి, వేల్పుగొండ సువర్ణ, మాజీ కార్పొరేటర్ పల్లం రవి, నాయకుడు గందె నవీన్ పాల్గొన్నారు.

సుధారాణి చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం..

గిర్మాజీపేట: అవకాశవాద రాజకీయాలు చేసే మేయ ర్ గుండు సుధారాణి కాంగ్రెస్‌లో చేరడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాజీ కార్పొరేటర్, కాంగ్రె స్ నేత బుద్ధ జగన్ అన్నారు. 29వ డివిజన్ రామన్నపే టలో శుక్రవారం కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేస్తారని తెలిసి దొడ్డిదారిన ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరిందని విమర్శిం చారు. అందితే జుట్టు..అందకపోతే కాళ్లు పట్టుకునే విప రీత ధోరణి గుండు సుధారాణి అవలంబిస్తున్నదని ఎద్దేవా చేశారు. తాను నిజంగా ప్రజాదరణ ఉన్న నాయ కురాలైతే ఆమె వెంట ఎంత మంది కార్పొరేటర్లు వచ్చారో తెలుపాలని ప్రశ్నించారు. జిల్లాలో ఒక మంత్రి, ఆరుగురు ఎమ్మెల్యేలు ఉండగా, వారిని కాదని కాంగ్రెస్ కండువా కప్పించుకుంటే ఇక్కడ ఊరుకునేవారెవరూ లేరని, తిరిగి పార్టీ నుంచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జ్యోతి

బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

శాయంపేట, ఏప్రిల్ 26 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మారపెల్లి సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి శాయంపేట మండలంలోని వసంతపూర్, గంగి రేణిగూడెం, సూర్యానాయక్ తండాలో శుక్రవారం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 420 హామీలు ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ఇప్పుడు హామీ లను తుంగలో తొక్కడంతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం వెంటనే ఇవ్వా లన్నారు. రుణమాఫీని ఒకేసారి అమలు చేయాలని, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి రైతులకు నీరు ఇవ్వాలన్నారు. బీజేపీ ప్రజ లను పదేళ్లుగా మోసం చేస్తోందని, నల్లధనాన్ని తెస్తామని ఎందుకు తేలే దని ప్రశ్నించారు. విభజన చట్టం హామీలను నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేయలేదని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ మెతుకు తిరు పతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, నాయ కులు రామ్‌శెట్టి లక్ష్మీరెడ్డి, గాజె రాజేందర్ పాల్గొన్నారు.

మద్దతు ధర చట్టం కోసం ఉద్యమాలు అవసరం

సదస్సులో అభివాదం చేస్తున్న రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్

రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్

కాశీబుగ్గ, ఏప్రిల్ 26: ఆరుగాలం కష్ట పడి దేశ ప్రజానీకానికి అన్నం పెడుతున్న అన్నదాతలు పండించే వ్యవసాయ ఉత్ప త్తులకు మద్దతు ధర చట్టాలు అవసర మని, ఇందుకోసం రైతులు ఐక్య ఉద్య మాలు చేయాలని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ పిలుపునిచ్చారు. లేబర్‌కా లనీలో శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అధ్య క్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని దోచుకుం టున్న వారికి అనుకూలంగా చట్టాలు తయారు చేసి కాపాడుతున్నారని ఆరోపిం చారు. కానీ, దేశానికి అన్నం పెట్టే రైతు పండించే పంటలకు చట్టాలు లేవని ఆవే దన వ్యక్తం చేశారు. ఇది రాజకీయ పార్టీల వైఫల్యమన్నారు. రైతు వ్యతిరేక విధానా లను రైతు సంఘాల ఐక్య ఉద్యమాల ద్వారా మాత్రమే తిప్పికొట్టొచ్చన్నారు. సదస్సులో కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కూర పాటి వెంకటనారాయణ, మరిగంటి యాదగిరిచార్యులు, సోమ రామ్మూర్తి, ఓదెల రాజయ్య, కొల్లూరి విజయమోహ న్‌రావు, ఊరటి హంసారెడ్డి, పెగుల రవీం దర్, వీరస్వామి, గడ్డం సదానందం, రాచర్ల బాలరాజు, వల్లందాస్ కుమార్, అయిత నగేశ్, బుచ్చిరెడ్డి, అంబయ్య, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

ఆత్మకూరు, ఏప్రిల్ 26 : వేసవి కాలంలో తాగు నీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ పీ మార్క సుమలత అధ్యక్షతన మండల సభ నిర్వహించారు. కాగా, చాలా గ్రామా ల్లో వినియోగదారులకు జీరో బిల్లులు రాలేదని ఎంపీటీసీలు ఆరోపించారు. ఉపాధి కూలీలు పని ప్రదేశాల వద్ద ఇబ్బం దులు పడుతున్నారని ఎంపీపీ మార్క సుమలత ఏపీవో రాజిరెడ్డిని ప్రశ్నించారు. పని ప్రదేశాల్లో సౌకర్యాల ఏర్పాట్లను పరి శీలించాలని ఆదేశించారు. కటాక్షపురం చెరువులో కొంత మంది నీటి చౌర్యానికి పాల్పడుతున్నా ఇరిగేషన్ ఏఈ పట్టించు కోవడం లేదని ఆరోపించారు. కార్యక్ర మంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీశ్, విద్యుత్ ఏఈ రవికుమార్, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక, ఎంపీటీసీలు అర్షం వరుణ్ గాంధీ, బొమ్మగాని భాగ్య, బయ్య రమ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ సుమలత

ఉపాధి పనులపై రివ్యూ

మాట్లాడుతున్న షఫిఉల్లా

హసన్‌పర్తి, ఏప్రిల్ 26: మండల కేంద్రంలోని టీటీడీసీ సమావేశ మందిరం లో హనుమకొండ, వరంగల్ జిల్లాల ఎంపీడీవో, ఎంపీవోలు, ఏపీవోలతో శుక్రవారం స్పెషల్ కమిషనర్ రూరల్ డెవ లప్‌మెంట్ అధికారి(ఐఎఫ్‌ఎస్) షఫిఉల్లా ఆధ్వర్యంలో రివ్యూ నిర్వహించారు. ఉపాధిహామీ పథకం, స్వచ్ఛభారత్ అంశాలపై మాట్లాడారు. వర్షాకాలంలో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. సమీక్షలో హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు కే నాగపద్మజ, కౌసల్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అరూరిని సత్కరిస్తున్న సంఘం బాధ్యులు

వైభవంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

హసన్‌పర్తి, ఏప్రిల్ 26: నాగారంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను సభ్యులు సత్కరించారు. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు దామెర రాజు, కార్యదర్శి కల్లెవేని మల్లయ్య, ఉపా ధ్యక్షుడు నర్సయ్య, డైరెక్టర్లు అగ్గి గుణశేఖర్, రావుల కుమార్, ఐలయ్య, సృజన్, సమ్మయ్య, రఘుపతి, మౌటం భిక్షపతి, మాజీ అధ్యక్షుడు రాజ సమ్మయ్య, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

నెక్కొండ, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట ఏసీపీ వి.కిరణ్ ఏసీపీ కార్యాలయంలో మండలంలోని రౌడీషీటర్లకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే పీడీయాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సీఐ చంద్రమోహన్ ఉన్నారు.

ముగిసిన హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్

విజేతగా నిలిచిన కరీంనగర్ కాటారం-ఏ జట్టు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : హనుమకొండ జేఎ న్‌ఎస్‌లో 6వ తెలంగాణ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్ టోర్నమెంట్ ముగిసింది. ముగింపు వేడుకలకు డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ నాయక్, వరంగల్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబశివరావు, సరస్వతి, బీ రాజేశ్వరశర్మ, వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సంఘం ప్రధాన కార్యదర్శి కైలేశ్ యాదవ్, తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాసరవేణి లక్ష్మణ్, రిఫరీల బోర్డు చైర్మన్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. 29 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనగా 1వ స్థానం కాటారం-ఏ జట్టు (కరీంనగర్), 2వ స్థానం లో కొత్తగూడ జట్టు(వరంగల్), 3వ స్థానంలో పుకెట్ స్కూల్ (హైదరాబాద్), జడ్పీహెచ్‌ఎస్, పైడిపల్లి (వరం గల్) 4వ స్థానంలో నిలిచినట్లు శ్యామల పవన్‌కుమార్ తెలిపారు. విజేతలకు మెడల్,ట్రోఫీలు అందజేశారు.

కొత్తగూడ జట్టుకు షీల్డ్ అందజేస్తున్న డీవైఎస్‌వో అశోక్‌కుమార్, అసోసియేషన్ సభ్యులు

ఓటరు స్లిప్పులను గడువులోగా ఇవ్వాలి : కలెక్టర్

నయింనగర్, ఏప్రిల్ 26 : ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రి యను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నా యక్ బీఎల్వోలు, సూపర్‌వైజ ర్లకు సూచించారు. శుక్రవారం పశ్చిమ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలు 225, 237, లష్కర్ బజార్‌లోని 18వ పోలింగ్ కేంద్రం పరిధిలో జరుగుతున్న ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. బీఎల్వోలు ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లు, సంబంధిత కుటుంబ సభ్యులకు అందించాలని కోరారు. గీతాంజలి డిగ్రీ కళాశాలలో కేటాయించిన పోలింగ్ కేంద్రం, హనుమకొండలోని ఆర్డీవో కార్యాల యాన్ని సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సామగ్రి కిట్లను పరిశీ లించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను సందర్శించారు. ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్‌ఐ కృష్ణ ఉన్నారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మందకృష్ణది ‘డబ్బుల’ రాజకీయం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : మందకృష్ణ మాదిగ డబ్బు సంచుల మూటతో రాజకీయాలు చేస్తున్నాడని కాంగ్రెస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల మహర్షి మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. మోదీ ప్రధాని అయిన తర్వాత జాతులు కనుమరుగవుతున్నా యని, కు లాలు వాటి సంస్కృతీ సంప్రదాయాలు అంత రించిపోయాయన్నారు. మూడోసారి ప్రధాని అయితే ఎలా వర్గీకరణ చేస్తాడని ప్రశ్నించాడు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టే బీజేపీకి మందకృష్ణ ఎలా మద్దతిస్తున్నా రని మండపడ్డాడు. బీజేపీ ప్రభుత్వంలో అనేక దాడులు దళితలపై జరిగాయని ఇప్పటికీ గుడిలోకి రానివ్వని పరి స్థితి బీజేపీ ప్రభుత్వానిదన్నారు. సమావేశంలో కార్యదర్శి జూపాక కిర ణ్, కోశాధికారి సుకుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొట్ల మహర్షి

తేజ మిర్చి @ రూ. 20 వేలు

కాశీబుగ్గ, ఏప్రిల్ 26: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కె ట్‌లో శుక్రవారం తేజ రకం మిర్చి క్వింటాల్‌కు రూ. 20 వేల ధర పలి కింది. ఈ సీజన్‌లో అత్యధికంగా క్వింటాల్‌కు రూ. 23 వేలు పలికింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు మార్కెట్‌లోని కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేసిన ఏసీ తేజ మిర్చికి రూ. 21 వేల ధర పలికినట్లు వ్యాపారులు తెలి పారు. అలాగే, ఖమ్మం మార్కెట్‌లో రూ. 18,300 ధర పలికిందన్నారు. కొన్ని రోజులుగా మిర్చి ఎగుమతులు తగ్గడంతోపాటు జిల్లాలోని 25 కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసేందుకు స్థలం లేకపోవడంతో రైతులు తక్కువ ధరకే మిర్చిని అమ్ముకుంటున్నారు.

దూరవిద్య డిగ్రీ ఫీజు గడువు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : కేయూ దూరవిద్య డిగ్రీ రెండు, మూడో విద్యా సంవత్సరం కోర్సు ఫీజుల చెల్లింపు గడువును మే 15వ తేదీ వరకు పొడిగిస్తూ సంచాలకులు ప్రొఫెసర్ రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి, రెండవ, మూడో సంవత్సరం వార్షిక పరీక్షల ఫీజు అపరాధ రుసుం లేకుండా మే 15వ తేదీ వరకు చెల్లించాలన్నారు. మొత్తం పేపర్లకు రూ.600, రెండు పేపర్లకు రూ.500 అని తెలిపారు. ఇంప్రూవ్‌మెంట్ కోసం ఒక్కొక్క పేపర్‌కు రూ.300 అని చెప్పారు. దూరవిద్య పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు కోర్సు ఫీజులను మే 24వ తేదీ వరకు చెల్లించాలన్నారు. వివరాలకు 0870-2461480, 2461490 సంప్రదించాలని కోరారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

ఖానాపురం, ఏప్రిల్ 26: మండలంలోని నాజీతండా, బోటి మీదిండాలతోపాటు గూడూరు మండల పరిధిలోని లక్ష్మణ్ తండాలో శుక్రవారం గుడుంబా స్థావరాలపై ఎన్‌ఫోర్స్ మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఇందులో 14 కేసులు నమోదు చేసి 9 మందిని అరెస్ట్ చేసి నట్లు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు తెలిపారు. అదే విధంగా 30 కిలోల చక్కర, 5900 లీటర్ల పానకాన్ని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశామన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు నర్సంపేట ఎక్సైజ్ డివి జన్ పరిధిలోని గుడుంబా స్థావరాలపై 102 కేసులు నమోదు చేసి, 70 మంది వ్యక్తులను అరెస్ట్ చేశామన్నారు. 711 లీటర్ల నాటుసారా, 1450 కిలోల బెల్లం, 205 కిలోల పటికను స్వాధీనం చేసుకుని, 33,550 లీటర్ల బెల్లం పాన కాన్ని ధ్వంసం చేసి 9 వాహనాలను స్వాధీనం చేసుకుని 20 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. 59 మంది పాత నేరస్తులను తహసీల్దార్ల వద్ద బైండోవర్ చేశామ న్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులకు రూ. 50 వేల జరిమానా విధించినట్లు చెప్పారు.

స్వాధీనం చేసుకున్న డ్రమ్ములను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

ఖిలా వరంగల్, ఏప్రిల్ 26 : వరంగల్ జిల్లాలో పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమై జేషన్ పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల ఎన్నికల అధికారులు సిక్తాపట్నాయక్, షేక్ రిజ్వాన్ భాషా, భవేశ్ మిశ్రాతో కలిసి పార్లమెంట్ నియోజవకర్గం లోని ఏడు అసెంబ్లీ నియెజకవర్గాల పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ ఎన్‌సీఐ రూపొందించిన సాఫ్ట్‌వేర్ ఆన్‌లైన్ ద్వారా ని ర్వహించారు. వరంగల్ పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలోని 809 కేంద్రాలకు 3,964 మందిని రెండో విడుత ర్యాండమైజేషన్ ద్వా రా కేటాయించామన్నారు. ఇందులో 988 మంది ప్రిసైడింగ్ అధికారులు, 988 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు,1988 మం ది ఇతర పోలింగ్ అధికారులున్నారన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో జిల్లా ఉపాధ్యాయులు

గిర్మాజీపేట, ఏప్రిల్ 26: వర్చువల్ పద్ధ తిలో జరుగుతున్న ఎస్‌సీఈఆర్‌టీ రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో శుక్రవారం జిల్లా నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు పాల్గొని తమ సెమినార్ పేపర్లను సమర్పించారని డీఈవో డీ వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. చెన్నారావుపేట మండలం లింగాపురం జడ్పీ హెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు చిప్ప పరమేశ్వర్ ‘భవిష్యత్ తరాల కోసం పాఠశాలల్లో ఆవిష్క రణలు పెంపొందించడం’ అంశంపై, ఉర్సు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సయ్యద్ ఖాజా ఫరీరుద్దీన్ ‘పాఠశాల విద్యలో స్టెమ్ బోధనా పద్ధతి ప్రభావం, అన్వేషణ’ అంశంపై సెమినార్ పేపర్లను అందజేశారన్నారు. వీరిద్దరికి రాష్ట్ర విద్యా శాఖ ప్రశంసాపత్రాలను త్వరలోనే అందించ నుందని పేర్కొన్నారు. సెమినార్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులను డీఈవో అభినందించారు.

దరఖాస్తులకు అనూహ్య స్పందన

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పా లీసెట్-2024) దరఖాస్తులకు వరంగల్, హనుమకొండ, కాజీపేట నుం చి అనూహ్య స్పందన వచ్చిందని, ఇప్పటివరకు జిల్లాలో 5200 దర ఖాస్తులు రాగా, ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని ప్రిన్సిపాల్, జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. ఈ పరీక్ష మే నెల 24వ తేదీన వరంగల్, హనుమకొండలలోని 12 సెంటర్లలో నిర్వహిస్తారన్నా రు. దరఖాస్తులకు చివరి తేదీ 22 ఉండగా, విద్యార్థులు, తల్లిదండ్రుల కోరిక మేరకు 28వ తేదీ వరకు పొడగించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వారు రూ. 250, ఇతరులు రూ.500 చెల్లించి ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసు కోవచ్చని రూ.100 అపరాధ రుసుంతో 30వ తేదీ వరకు, రూ. 300 అపరాధ రుసుంతో మే 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

బిజినెస్ ఆఫర్

★స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.
NTW-323248

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

రూ.5.69 లక్షల నగదు పట్టివేత

కాజీపేట, ఏప్రిల్ 26 : కాజీపేట పట్టణం డీజిల్ కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్‌టీ చెక్ పోస్ట్ వద్ద ఎస్‌ఎస్‌టీ, పోలీసులు తనిఖీలు నిర్వహించి శుక్రవారం సాయంత్రం ఇద్దరి వద్ద రూ.5.69లక్షల నగదు పట్టుకున్నారు. సీఐ సుధాకర్ రెడ్డి వివరాల ప్రకారం.. ధర్మసాగర్ మండలం రాంపూర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి సంగి ప్రశాంత్ నుంచి రూ.1,62,000, జూబ్లీ మార్కెట్‌కు చెందిన వ్యాపారి గుజ్జేటి లక్ష్మీనారా యణ నుంచి రూ.4,07,000 పట్టు కున్నట్లు తెలిపారు. నగదును సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి పంపించి నట్లు వివరించారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 26: జనగామ రైల్వేస్టేషన్‌లో పట్టాలు దాటుతున్న ఓ వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడు. కాజీపేట జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్‌కు చెందిన మబ్బు రాజు(27) కొమురవెల్లి ఆల యానికి వెళ్లేందుకు జనగామ రైల్వేస్టే షన్‌లో గురువారం అర్ధరాత్రి పట్టా లు దాటుతున్నాడు. ఈ క్రమంలో రైలు ఢీకొని మృతి చెందాడు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించి రాజు మృతదేహాన్ని కుటుంబ సభ్యు లకు అప్పగించినట్లు రమణారెడ్డి వెల్ల డించారు.

వాహనం ఢీకొని మున్సిపల్ జవాన్ మృతి

కాజీపేట, ఏప్రిల్ 26 : విధి నిర్వహణలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ జవాన్‌ను గుర్తు తెలియని వాహనం శుక్రవారం తెల్ల వారు జామున ఢీ కొట్ట డంతో మృతిచెందాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. పట్టణంలోని రహమత్‌నగర్‌కు చెందిన కొమ్ము దేవయ్య కాజీపేట మున్సిపల్ సర్కిల్‌లో జవాన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాజీపేట సర్కిల్ కార్యాలయ ఆవరణలో సిబ్బంది హాజరు తీసుకుని విధులకు పంపాడు. పట్టణంలోని ప్రధాన రహదారిపై సిబ్బందికి పనులను పురమాయిస్తుం డగా గుర్తు తెలియని వాహనం జవాన్‌ను ఢీకొ ట్టింది. దీంతో అతడికి తీవ్రగాయాలు కాగా, సిబ్బంది ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలీ ఎంజీఎం మార్చురీ వద్దకు వెళ్లి అతడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో సీఐ సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేవయ్య (ఫైల్)

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

వరంగల్, ఏప్రిల్ 26 : లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తీసు కుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్‌పాషా హెచ్చరించా రు. శుక్రవారం హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లోని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ లింగనిర్ధారణ చేయాలని స్కానింగ్ సెంటర్లకు వచ్చే వారి వివ రాలను డీఎంహెచ్‌వో కార్యాలయానికి అందజేయాలన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లు, అబార్షన్లు చేసే వారి వివరాలను 104,1098, 100 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాల న్నారు. డెమో అశోక్‌రెడ్డి, సీహెచ్‌వో మాధవరెడ్డి పాల్గొన్నారు.

దర్గాలో సుధీర్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : హనుమకొండలోని అబ్దుల్ నబీషా దర్గాలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేసి చాదర్ సమర్పించారు. అనంతరం పలువురు ముస్లింలను కలిసి ఓటు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ ఉమ్మడి వరం గల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు నయీముద్దీన్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య

ఖిలావరంగల్, ఏప్రిల్ 26: ఖిలావరంగల్ రాతికోట ఉత్తర ద్వా రం సమీపంలో సుమారు 20 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, ఆచూకీ తెలిసిన వారు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ లేదా ఎంజీఎం దవాఖాన మార్చురీలో సంప్రదించాలని సీఐ తెలిపారు.

ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు పెంచాలి

ఖిలావరంగల్, ఏప్రిల్ 26: ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు పెంచాలని కోరుతూ శుక్రవారం వరంగల్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో సాధన కమిటీ కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రైళ్లల్లో రోజు సుమారు 80 కోట్ల మంది ప్రయాణం చేస్తున్నా రన్నారు. జనరల్ బోగీలో ప్రయాణించే వారి సామాన్యులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో సాధన సమితీ జాతీయ కన్వీ నర్ డాక్టర్ పీ అశోక్ దేశ వ్యాప్త ఉద్యమానికి తెర లేపారన్నారు. ఐదు బోగీలు పెంచేంత వరకు ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రికి లేఖ రాయాల న్నారు. ఈ కార్యక్రమంలో పీ శ్రీనివాస్, ఎండీ ఉస్మాన్, కిరణ్, కే శ్రీని వాస్, విజయ్‌కుమార్,, కే రాజు, బీ స్వామి, పీ రమేశ్ పాల్గొన్నారు.